**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **JATOTH DEVENDAR, S/O. HEMLA,** Resident of Haripirala (V), Thorrur (M), Mahabubabad Dist., by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open plot to an extent of 232.28 Sq.Yards or 194.21 Sq.Mtrs., in Sy.No. 41/2/A situated at Thorrur Village and Mandal of Mahabubabad District, nearest H.No. 3-1 within the limits of Municipality Thorrur and SRO Mahabubabad is bounded by: East: Open place of K. Venkatachary, West: Open place of Ch. Sunitha, North: Open place of Bobba Janardhan Reddy, South: 16 Ft. wide Proposed Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.Cell: 9849365117.


## అనాథలను ఆదరించాలి

తొర్రూరు, ఫిబ్రవరి 17: అనాథలను ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో వికాస పిల్లల(అనాథ) పిల్లల పుట్టిన రోజు వేడుకలను శని వారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల వికాస సంస్థ సేవలను అభినందించారు. సంస్థ ప్రోగ్రాం మేనేజర్ లతాప్రతాప్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సురేశ్, ఇటికాల రాధాకృష్ణా, జగదీశ్వర్, సంతోష్, అచ్చిరెడ్డి, శ్యామ్‌సుందర్, సాంబలక్ష్మి, బాల వికాస సంస్థ ప్రతినిధులు జ్యోతి, సరళ, అమూల్య, వై రమ, రమ, శైలజ, సరిత, రమేశ్, సుకన్య పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్ముడూరు కాపురస్తులగు శ్రీ భూక్య శ్రీరామ్, తండ్రి : బాలు, నివాసం: గ్రామం: స్టేషన్ గుండ్రాతిమడుగు, మండలం: కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 14368/2023, తేది: 22-11-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

**షెడ్యూలు ఆస్తి:** మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని డోర్ నెం. 1-6-158/50/52/2, విస్తీర్ణం: 131-73 చ.గ.లు సమము 110.14 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 7 ఫీట్ల కామన్ లేన్, పడమర: G.W. కళాధర్ (అమ్మినవారి) స్థలము, ఉత్తరం: బత్తుల సుమలత గారి గృహము (Joint Wall), దక్షిణం: G.W. కళాధర్ (అమ్మినవారం) గృహము.

తేది. 17-02-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.



**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, జజూరుతండా మొద్దులగూడెం కాపురస్తులగు శ్రీమతి ధారావత్ మమత, భర్త: వెంకటేష్, నివాసం: గ్రామం: జజూరుతండా మొద్దులగూడెం, మండలం: కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 666/2024, తేది: 20-01-2024 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

**షెడ్యూలు ఆస్తి:** మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, అయ్యగారిపల్లి గ్రామ పంచాయతీపరిధిలోని సర్వే నెం. 239/A1/1, విస్తీర్ణం: 1815 చ.గ.లు సమము 1517.52 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: ధారావత్ వెంకటేష్ (దాత) భూమి, పడమర: 40 ఫీట్ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ధారావత్ వెంకటేష్ (దాత) భూమి, దక్షిణం: ధారావత్ వెంకటేష్ (దాత) భూమి.

తేది. 17-02-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

మహబూబాబాద్ : కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

ఇనుగుర్తి: కేక్ కట్ చేస్తున్న వద్దిరాజు కిషన్, బీఆర్ఎస్ నాయకులు

కురవి: మేగ్యాతండాలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ దంపతులు పద్మావతీరవినాయక్

బయ్యారం: గంధంపల్లిలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# జనం గుండెల్లో దేవుడు.. కేసీఆర్

- తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నేత
- కొనియాడిన బీఆర్ఎస్ నాయకులు
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ బర్త్‌డే వేడుకలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 70వ బర్త్ డే వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేశారు. పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత కేసీఆర్ సీఎంగా చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని పలువురు అన్నారు. కారణజన్ముడైన ఆయన జనం గుండెల్లో దేవుడిలా నిలిచారని తెలిపారు. మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తన నివాసంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కేసీఆర్ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ వైస్ ఎంపీపీ ఎల్లీ మల్లయ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ తెలంగాణకు ఎంతో అవసరమన్నారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జనార్ధన్, వార్డు కౌన్సిలర్ గంగాధర్, కర్పూరపు గోపి, ఎడ్ల శ్రీను, చిదిరాల శరత్, వీరేందర్, ప్రశాంత్‌రెడ్డి, గుగులోత్ రాజు, సంతోశ్, విగ్నేశ్, సందీప్, సురేశ్, అశోక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కేసముద్రం: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ఇనుగుర్తిలో..**

ఇనుగుర్తి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, గాయత్రి గ్రూప్ అధినేత వద్ది రాజు కిషన్, చిన్ననాగారంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్ ఆధ్వర్యంలో కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.

గార్ల: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

స్థానిక పాఠశాల, ప్రభుత్వ దవాఖానలో పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, డివిజన్ యూత్ ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు పింగిలి రజితా శ్రీనివాస్, మాలోత్ మంజులా మంగ్యనాయక్, పార్టీ గ్రామ అధ్యక్షులు బెతమల్ల చంద్రయ్య, మద్దెల సుధాకర్, వీరునాయక్, మాజీ సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, శోభన్, జాటోత్ అరుణహరిచంద్ నాయక్, బానోత్ రామన్ననాయక్, ఉపసర్పంచ్‌లు దేవేందర్, నరేందర్, తెలుగు కవి శీలం రాజిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు గండు నాగన్న, చెడుపాక యాకుబ్ పాల్గొన్నారు.

**కురవిలో..**

కురవి: మండలంలోని ఎలుకచెట్టు తండా గ్రామపంచాయతీ మేగ్యా తండాలో కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ఎంపీపీ గుగులోత్ పద్మావతీ రవినాయక్ కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, మాజీ సర్పంచ్‌లు తేజావత్ అమీరీబాయి, లునావత్ వీరన్న, పార్టీ గ్రామ అధ్యక్షుడు మాలోత్ రమేశ్, వెంకన్న, బాలు, కిషన్, రమేశ్, వీరన్న, లక్ష్మణ్, భూక్య బాలు, శ్రీను, వెంకన్న, నంద్యా, నాగేశ్వరరావు, కున్యనాయక్, వాసు, ఆలియా, బాలు, మల్చుర్, వెంకటేశ్, మహేశ్, సాయికుమార్, సంజీవ, శంకర్, శ్రీరామ్, నరేశ్, పవన్ పాల్గొన్నారు.

పెద్దవంగర : మండల కేంద్రంలో ..

**కేసముద్రంలో..**

కేసముద్రం: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు నజీర్ అహ్మద్ మాట్లాడారు. ఎంపీపీ ఒలం చంద్రమోహన్, బీఆర్ఎస్ నాయకులు జాటోత్ హరీశ్‌నాయక్, సట్ల వెంకన్న, మోడెం రవీందర్‌గౌడ్, గందసిరి సోమన్న, ఆగె వెంకన్న, వీరూనాయక్, ఈసం లక్ష్మీనారాయణ, పనికర కొమురయ్య, శతకోటి నరేశ్, మిట్టగడుపుల మహేందర్, నజ్జు ఉన్నారు.

**నర్సింహులపేటలో..**

నర్సింహులపేట: కొమ్ములవంచలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు డొనికెన రామన్న ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మండలాధ్యక్షుడు మైదం దేవేందర్ మాట్లాడుతూ నూటికో.. కోటికో.. ఒక్కరూ కేసీఆర్ వంటి నాయకులు పుడతారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు జంపన్న, శ్రీను, తిరుమలేశ్, నగేశ్, పృథ్వీ, రాంబాబు, విజయ్, పీటర్ ఉన్నారు.

**పెద్దవంగరలో..**

పెద్దవంగర: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు రామచంద్రయ్యశర్మ, శ్రీరాం సుధీర్, లింగమూర్తి, శ్రీనివాస్, వెంకన్న, సుధాకర్, మల్లికార్జునచారి, సమ్మయ్య, సోమన్ననాయక్, రవి, భిక్షపతి, భాస్కర్, వీరన్న యాదవ్, రఘు, రమేశ్, కృష్ణ, స్వామి ఉన్నారు.

**తొర్రూరులో..**

తొర్రూరు: స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు పసుమర్తి సీతారాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రమోద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: డోర్నకల్ పట్టణంలోని గాంధీ సెంటర్‌లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే వేడుకల్లో కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు కాలా సురేందర్‌కుమార్ జైన్, పోటు జనార్ధన్, బాసిక అశోక్, మాజీ సర్పంచ్ అంకతి సీతారామయ్య, బీఆర్ఎస్ నాయకులు కొత్త వీరన్న, కాలా యశోధర్ జైన్, రామకృష్ణ, రహీం పాల్గొన్నారు.

డోర్నకల్‌లో కేసీఆర్ పుట్టినరోజు సంబురాలు

**గార్లలో..**

గార్ల: మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే వేడుకలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, సీహెచ్ సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు గాజుల గణేశ్‌గౌడ్, కోట ఉత్తరయ్య, మందనపు భాస్కర్‌రావు, షఫీ, వెంకట్, చంద్రశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

**బయ్యారంలో..**

బయ్యారం: మండలంలోని గంధంపల్లి బస్టాండ్ సెంటర్‌లో కేసీఆర్ బర్త్ డే సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాత గణేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, శివాజీ, మంకయ్య, సంపత్, శరత్‌బాబు, రాజేశ్, వీరన్న, ఉదయ్, రాజేశ్, రాము, సుధాకర్, నవీన్. నరసయ్య, రసూల్, రవి, పుల్లయ్య పాల్గొన్నారు.

**కొత్తగూడలో..**

కొత్తగూడ: బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూనాయక్, ఎంపీటీసీ మోకాళ్ల సంతోషరాణి వెంకటేశ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అరటిపండ్లు పంపిణీ చేశారు.

తొర్రూరు : బీఆర్ఎస్ కార్యాలయంలో ..

మాజీ ఎంపీపీ స్వామి, మాజీ వైస్ చైర్మన్ పూల యాదగిరి, మండల నాయకులు అజ్మీరా రమేశ్‌నాయక్, వెంకటేశ్, శ్రీను, ఆవుల రమేశ్, బానోత్ అశోక్‌నాయక్, సుమన్ పాల్గొన్నారు.

**గూడూరులో..**

గూడూరు: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసిన తర్వాత స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, జిల్లా నాయకుడు బీరవెల్లి వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, కఠార్‌సింగ్, నర్సింహ, రాంచందర్, ఏదునూరి వెంకన్న, బోడ ఎల్లయ్య, రమేశ్, కుమార్, హైమద్, రవీందర్, వెంకటేశ్, సారయ్య, రెడ్యా, శ్రీనివాస్, సునీల్, గోపి, ప్రభాకర్ పాల్గొన్నారు.

**మహబూబాబాద్ రూరల్‌లో..**

మహబూబాబాద్ రూరల్: మానుకోట పట్టణంలోని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రవికుమార్ కేసీఆర్ బర్త్ డే ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు జేరిపోతుల వెంకన్న, రామకృష్ణ పాల్గొన్నారు. మండలంలోని బేతోలులో బీఆర్ఎస్ బేతోలు గ్రామ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాబా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. భూక్య రాంజీ, యూసుఫ్, సంతోష్, రవీందర్, జావిద్, సంపత్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: కొమ్ములవంచలో ..

**నెల్లికుదురులో..**

నెల్లికుదురు: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, పార్టీ మండలాధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి బర్త్ డే కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఎంపీటీసీ వెన్నాకుల వాణి, శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి వెన్నాకుల శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, బీరవెల్లి యాదగిరిరెడ్డి, భూక్యా బాలాజీనాయక్, పార్టీ శ్రేణులు పులి రామచంద్రు, కొమ్ము అనిల్, గొట్టిముక్కల ఆదిరెడ్డి, బానోత్ భీముడు, బోజ్యానాయక్, జగ్గయ్య, అశోక్, మునిగంటి కుమార్, వెంకటేశ్, అశోక్, బిచ్యా, సుధాకర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

**మరిపెడలో..**

మరిపెడ: జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు మున్సిపల్ కేంద్రంలోని పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ సీఎంగా కేసీఆర్ దశాబ్దకాలం పాలన దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. తెలంగాణ పల్లెలు జాతీయస్థాయిలో అవార్డులు గెలుచుకున్నాయన్నారు. సయ్యద్ లతీఫ్, అజ్మీరారెడ్డి, గంట్ల మహిపాల్‌రెడ్డి, కేలోత్ వస్రం, గంధసిరి కృష్ణ, వెర్మరెడ్డి అశోక్‌రెడ్డి, లెనిన్ పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో..**

దంతాలపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఏ సోమేశ్వర్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆర్ సురేశ్, మాజీ వార్డు సభ్యులు దర్శనాల శ్రావణ్, నెమ్మది నాగయ్య, వీరవెంకులు, ఆశోక్, రాము, వెంకటేశ్వర్లు, సతీశ్, హరీశ్, యాకన్న పాల్గొన్నారు.

కొత్తగూడ: పండ్లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గూడూరు: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: కేక్ కట్ చేస్తున్న బేతోలు గ్రామ వాసులు

నెల్లికుదురు : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

మహబూబాబాద్ రూరల్ : ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ..

దంతాలపల్లిలో

## ఫ్రీజర్ బాక్స్ అందజేత

దంతాలపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని కుమ్మరికుంట్లలో న్యూ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.70వేల విలువైన ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీకి శనివారం ఎంపీడీవో వివేక్‌రామ్ చేతులమీదుగా బహూకరించారు. ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న, ఎంపీవో అఫ్సర్‌పాషా, పంచాయతీ కార్యదర్శి సృజన, సీనియర్ అసిస్టెంట్ వెకటేశ్వర్లు, యూత్ సభ్యులు మిట్టకోల సత్యనారాయణ, జుజ్జూరి వెంకటేశ్వర్లు, కారుపోతుల రాము లు, కన్నా కరుణాకర్, రాచకొండ రామ్మూర్తి, గంధసిరి లక్ష్మయ్య, కారుపోతుల జంపయ్య, గుడికందు ల యాకయ్య, మడుపు రామాచారి పాల్గొన్నారు.

## పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

చిన్నగూడూరు, ఫిబ్రవరి 17: విద్యార్థులు పరీక్షలంటే భయం వీడి పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎస్సై జె.జాన్సీ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో శనివారం టెన్త్ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. విద్యార్థులకు టెన్త్ జీవితంలో తొలిమెట్టు అని, కష్టపడి చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు, గీతాకార్మిక సంఘం నాయకులు గునిగంటి మోహన్, మహేశ్, సోని, వినయ్ ఉన్నారు.

## వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి అంబరీష తెలిపారు. శనివారం ఐడీవోసీలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సీనియర్ ట్యూబర్‌క్యులోసిస్, లాబోరేటరీ సూపర్‌వైజర్లు, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ మురళీధర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# కేసులను త్వరగా పరిష్కరించాలి

- హైకోర్టు జడ్జిలు రాజేశ్వర్‌రావు, శ్రీనివాసరావు
- జిల్లా కోర్ట్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 17 : కోర్టు కేసులను త్వరగా పరిష్కరించాలని హైకోర్ట్ జడ్జిలు ఎన్.రాజేశ్వర్‌రావు, జే.శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కోర్ట్ ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌ను ప్రారంభించారు. తొలుత పట్టణ శివారులోని అనంతాద్రి ఆలయంలో వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం జిల్లా కోర్ట్‌కు చేరుకొని కోర్ట్ హాల్, పరిసరాలు, వసతులను పరిశీలించారు. కోర్ట్ కేసుల వాయిదాలను తగ్గించి వెంటనే పరిష్కార మార్గాలను చూపాలన్నారు. ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్న కేసులపై దృష్టిసారించాలన్నారు. ఎక్కువగా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కోర్ట్‌లో ఆఫీషియల్స్‌తో కేసులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, తిరుపతి, పీపీ చిలకమర్రి వెంకటేశ్వర్లు, జీపీ వెంకటయ్య, ఏజీపీ ఆనంద్‌గుప్తా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్ట్ జడ్జిలు రాజేశ్వర్‌రావు, శ్రీనివాసరావు

**వీరభద్రస్వామికి హైకోర్టు జడ్జిల పూజలు**

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి హైకోర్టు జడ్జిలు జె.శ్రీనివాసరావు, ఎన్.రాజేశ్వరరావు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు, పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గోత్రనామార్చనలతో ప్రత్యేక పూజల తర్వాత స్వయంభు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ మండపంలో పూజారులు ఆశీర్వచనం అందించారు. మహబూబాబాద్ జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ పాల్గొన్నారు.

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 17: కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులకు సూచించారు. శనివారం సాయంత్రం ఐడీవోసీలోని కార్యాలయ ఆవరణ, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పలు విభాగాల కార్యాలయాలను సందర్శించి, అటెండెన్స్ రిజిష్టర్లను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతే ఆర్యోగాలకు మేలు చేస్తాయన్నారు.

ఐడీవోసీలోని రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

## పలు రైళ్లు ఆలస్యం

డోర్నకల్, ఫిబ్రవరి 17: చింతకాని రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో డోర్నకల్ రైల్వేస్టేషన్‌కు శనివారం పలు రైళ్లు ఆలస్యంగా వచ్చాయి. కృష్ణ ఎక్స్‌ప్రెస్ 2.30 గంటలు, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ గంట, షిర్డీ 2 గంటలు ఆలస్యం గా నడిచాయి. కాజీపేట-విజయవాడ పుష్‌పుల్ ప్యాసింజర్ ఖమ్మం వరకు నడిచింది. విజయవాడ-కాజీపేట